# ప్రజాపక్షం

## జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శుక్రవారం | 20 డిసెంబరు, 2024 | పేజీలు : 4




వివరాలు మెయిన్‌లో

**కమ్యూనిస్టులు దేశానికే దిక్సూచి**

## రబీ సాగుకు శ్రీకారం...


# నారుమడులు సిద్ధం!

**ప్రజాపక్షం/ హాలియా:** సాగర్ ఆయకట్టులోని రైతులు రబీ సాగుకు శ్రీకారం చుట్టి నారుమడులు సిద్ధం చేస్తున్నారు. ఖరీఫ్ లో ఆశించిన దిగుబడులు రాక కొంత నిరుత్సాహంలో ఉన్న రైతులు రబీ పై కొండంత ఆశతో సాగుకు సిద్ధమవుతున్నారు. నాగార్జునసాగర్ ఆయకట్టులోని మొదటి జోన్ లో రైతులు నారుమడులను సిద్ధం చేసే పనులు నిమగ్నమయ్యారు. ఖరీఫ్ లో సన్న రకం పంట సాగుచేసిన ఆయకట్టు రైతులకు ఆశించిన దిగుబడులు రాక కాసింత దిగాలుగా ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సన్నధాన్యానికి 500 రూపాయల బోనస్ ఇవ్వడంతో కాసింత ఉపశమనం లభించిన రైతులు ఆ ఉత్సాహంతో రబీలో కూడా సన్నాలకు మంచి డిమాండ్ ఉంటుందనే ఉద్దేశంతో వాటి సాగుకు ఆసక్తి చూపుతున్నారు. మొదటి జోన్లో సుమారు మూడు లక్షల ఎకరాల మేర వరి సాగు చేపట్టనున్నారు. మొత్తంగా ఉమ్మడి జిల్లాలో తొమ్మిది లక్షల ఎకరాల మేర వరి సాగు చేపట్టనున్నట్టు తెలుస్తుంది. సన్న రకం వరి ధాన్యం పై దృష్టి సారించిన ఆయకట్టు రైతులు వాటి సాగుకే మొగ్గుచూపుతున్నారు. అయితే వరి సాగులో నాటు వేసే రైతులకు అధిక ఖర్చులు వస్తుండడంతో దీనికి ప్రత్యామ్నాయంగా మొలక కట్టిన విత్తన గింజలను యద జల్లుతున్నారు. దీనివలన ఒక ఎకరాకు రూ.5వేల మేర ఖర్చు తగ్గుతుండడంతో రైతులు దీనికే ఆసక్తి చూపుతున్నారు. ఈ కారణంగా రానున్న రోజుల్లో రైతులు విత్తనాలను ఎదజల్లుడు విధానాన్నే కొనసాగించే అవకాశాలు ఉన్నాయి. వరి సాగులో ఖర్చు తగ్గించాలనే ఉద్దేశంతో రైతులు సేధ్యంలో కొత్త పద్దతులను అవలంబిస్తున్నారు. ఒక ఎకరానికి 50వేల రూపాయల ఖర్చు పైనే వస్తుండటంతో రైతులు దిగుబడిపై ఎక్కువ ఆశలు పెట్టుకుంటున్నారు. ప్రస్తుతం మార్కెట్లో కి వస్తున్న హైబ్రిడ్ విత్తనాలు దిగుబడి ఎక్కువగా వస్తున్నాయనే కారణంతో రైతులు వీటి సాగుకే మొగ్గుచూపుతున్నారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కూడా సన్నారకం దాన్యానికి జై కొడుతుండడంతో రైతులు రబీలోను సన్నారకం దాన్యాన్ని ఎక్కువ మొత్తంలో సాగు చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా రబీలో సన్న రకం ధాన్యాన్ని ఎక్కువ మొత్తంలో సాగు చేయాలని పిలుపు ఇవ్వడంతో రైతులు వాటి సాగుకే మొదటి ప్రాధాన్యత ఇస్తుండటం గమనార్హం.




# తూతూ.. మంత్రంగా సిఎం కప్ క్రీడలు!

**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:** పల్లె నుంచి ప్రపంచ స్థాయి వరకు క్రీడలో విజేతలు కావాలన్న ఉద్దేశంతో జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న సిఎం కప్ క్రీడా పోటీలను పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో ఏర్పాటు చేశారు.ఈ క్రీడా పోటీలను అర్‌డిఓ అశోక్ రెడ్డి ప్రారంభించారు.సిఎం కప్ క్రీడల్లో పాల్గొనేందుకు ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా క్రీడాకారులు అధిక సంఖ్యలో తరలివచ్చారు.వచ్చిన క్రీడాకారులకు సరైన వసతులు కల్పించకపోవడంతో క్రీడాకారులు అనేక అవస్థలు పడ్డారు.క్రీడలు నిర్వహించే భవనంలో విద్యుత్ సౌకర్యం లేక లైట్లు వెలగకుపోవడంతో చీకటిలోనే క్రీడ పోటీలను ప్రారంభించారు. క్రీడా ప్రాంగణమంతా చీకటిమయంతో ఉండడంతో క్రీడాకారులు అనేక ఇబ్బందులు పడ్డారు, కనీసం క్రీడాకారులకు టాయిలెట్ మంచినీటి సౌకర్యం కల్పించకపోవడంతో క్రీడాకారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.అదేవిధంగా క్రీడ ప్రాంగణం మొత్తం పరిశుభ్రంగా లేకపోవడంతో పాటు క్రీడాకారులు వెంట తెచ్చుకున్న లగేజ్ బ్యాగులను కూడా భద్రపరచుకునే సౌకర్యం కూడా లేదని క్రీడాకారులు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సిఎం కప్ క్రీడా పోటీలను జిల్లా క్రీడాల అధికారులు క్రీడాకారులకు కనీస వసతులు కల్పించకపోవడం గమనార్హం. ఏదో తూతు మంతంగా క్రీడలు ప్రారంభించారు తప్ప క్రీడాకారులకు కావలసిన వసతులు కల్పించడంలో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని క్రీడాకారుల తల్లిదండ్రులు, కోచులు వెల్లడించారు.ఈ క్రీడా పోటీలను ఆర్డీవో ప్రారంభించడం జరిగిందని ఉమ్మడి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన క్రీడాకారులకు వసతులు ఏ విధంగా ఏర్పాటు చేశారో పర్యవేక్షణ చేయలేదని వారు పేర్కొంటున్నారు జిల్లా క్రీడల అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ ఫోటోలకు ఫోజులిస్తూ హంగామా చేయడం తప్ప క్రీడాకారులకు కావాల్సిన వసతులు కల్పించడం లేదని పలువురు పేర్కొంటున్నారు, ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి క్రీడల పట్ల నిర్లక్ష్య వహిస్తున్న బాధ్యుల పైన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.



### క్రీడాకారులకు కనీస వసతులు కరువు: జావేద్



ఉమ్మడి నల్లగొండ జిల్లా నుండి వచ్చిన క్రీడాకారులకు కనీస వసతులు లేకపోవడంతో క్రీడాకారులు అనేక అవస్థలు పడ్డారని కనీసం స్పందించిన వారే కరువయ్యారని నల్లగొండ పట్టణానికి చెందిన క్రీడాకారులు తండ్రి జావేద్ ఆవేదన వ్యక్తం చేశారు.

### క్రీడ ప్రాంగణం అంతా చీకటిగా ఉంది: యూసుఫ్ కమల్



పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో క్రీడా ప్రాంగణం అంతా కరెంటు లేక చీకటిగా మారిందని టైక్వాండో కోచ్ ఎండి యూసుఫ్ కమల్ పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్ క్రీడా పోటీలకు తాను క్రీడాకారులను తీసుకురావడం జరిగిందని ఈ క్రీడా ప్రాంగణంలో సరైన వసతి లేక కేరళ క్రీడాకారులు అనేక అవస్థలు పడ్డారని టైక్వాండో కోచ్ తెలిపారు.

# ఫారెస్ట్ భూముల సమస్యను పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలి

## ఎంఎల్ఎ బాలునాయక్



**ప్రజాపక్షం/దేవరకొండ:** దేవరకొండ నియోజకవర్గంలోని చందంపేట మండల పరిధిలో గల కంబాలపల్లి, పొగిళ్ల, నల్లచెలమూల, పెద్దగట్టు, నంబాపురం, చిత్రియాల గ్రామాలల్లో ఫారెస్ట్ భూములు కలిగిన రైతులు గత 60, 70 సంవత్సరాల నుండి వ్యవసాయమే జీవనాధారంగా చేసుకొని జీవిస్తున్న తరుణంలో ఫారెస్ట్ అధికారులు ఫారెస్ట్ భూముల రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఫారెస్ట్ భూముల సమస్యను పరిష్కరించాలని దేవరకొండ ఎంఎల్ఏ బాలునాయక్ గురువారం శాసనసభలో మాట్లాడారు. ఆయా గ్రామాల్లోని గిరిజనులు మంచినీటి కోసం బోర్ వేసుకోవాలన్న ఫారెస్ట్ అధికారులు వేయనీయకుండా అడ్డు పడుతూ గిరిజనులను ఇబ్బంది పెడుతున్నారని రైతులు ఏళ్ల తరబడివ్యవసాయం చేస్తున్న భూములను ఫారెస్ట్ అధికారులు, రెవెన్యూ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కరించే విధంగా చూసి ఆ గ్రామాల్లోని రైతులకు న్యాయం చేయాలని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిలను కోరారు. పట్టాలు ఉన్న రైతులను కూడా ఫారెస్ట్ అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించి రైతులను భూ హక్కులను కల్పించాలని కోరారు.

# శివలింగంకు 'హ్యూమన్ రైట్స్ డిఫెండర్' జాతీయ అవార్డు

**ప్రజాపక్షం/మోటకొండూర్ :** దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన జాతీయ సదస్సులో మండల కేంద్రానికి చెందిన సురుపంగ శివలింగం హ్యూమన్ రైట్స్ డిఫెండర్ జాతీయ అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత శివలింగం మాట్లాడుతూ గత రెండు దశాబ్దాలుగా దళిత మానవ హక్కుల ఉద్యమంతో ప్రారంభమై ఉపాధి హామీ చట్టం సమగ్ర అమలుకు గ్రామ స్థాయి నుండి జాతీయ స్థాయి వరకు అనేక కార్యక్రమాలు జరపడం, దళిత గిరిజన చట్టాలు అమలు కోసం చేసిన కృషికి గుర్తింపుగా ఈ అవార్డు వచ్చిందని తెలిపారు. ఈ అవార్డు కూడా దళితులు , ఉపాధి హామీ కూలీలకు, అసంఘటిత రంగ కార్మికులకు అంకితమిస్తున్నట్లు ప్రకటించారు కరోన సమయంలో వేలాది మాస్కులు, బియ్యం, వంట సరుకులు, కూరగాయలు, సబ్బులు, సానిటైజర్లు పంపిణీ చేయడం ఎంతో తృప్తిని ఇచ్చిందని, అనేక కూలీల సంఘాలు ఏర్పాటు చేయడం, ఆయా సంఘాలను బలోపేతం చేయుటకు శిక్షణలు ఇప్పించడం ఎంతో సంతోషాన్ని కలుగజేసింది అని అన్నారు.





## డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలి

ప్రజాపక్షం/మునగాల: డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలని, యువత మత్తు పదార్ధాలకు దూరంగా ఉండాలని మునగాల తహసిల్దార్ ఆంజనేయులు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో డ్రగ్స్, మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలు ఎవరు వాడరాదని, చట్టరీత్య నేరమని అన్నారు. యువత చెడు అలవాట్లను మానుకుని మంచిమార్గంలో పయనించాలని సూచించారు. అనంతరం డ్రగ్స్ నిర్మూలనపై విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో ఎంపిడీఓ రమేష్ దీన్ దయాల్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ సరిత, పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## అరెస్టుతో ఉద్యమాలను ఆపలేరు



ప్రజాపక్షం/మునగాల: రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధాలతో అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, గ్రామ పంచాయతీ కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి విడనాడాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం అన్నారు. గురువారం గ్రామ పంచాయతీ కార్మికులు మంగళవారం చలో హైద్రాబాద్ కార్యక్రమానికి వెళ్తున్న కార్మికులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి నిరసన తెలిపారు. ఈకార్యక్రమంలో గ్రామ పంచాయతీ జిల్లా ఉపాధ్యక్షురాలు బండారు గురవమ్మ, కార్మికులు పాప య్య, వస్తం, రాములమ్మ, ముత్తయ్య, బిక్షం, సిఐటి యు నాయకులు విజయ్, కిన్నెర వెంకన్న, వెంకన్న, పరుశురాములు, రవి, రాజేష్ పాల్గొన్నారు.

## కార్ఖానా కాలనీ సిసిరోడ్డు

ప్రజాపక్షం/అడ్డగూడూరు: మండల కేంద్రంలోని కార్ఖానా కాలనీకి సిసి రోడ్డును టిపిసిసి రాష్ట్ర నాయకులు సైదులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాలెంల విద్యాసాగర్‌లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత పాలకులు దశాబ్దాలుగా పాలించి ఎన్నో ఏళ్ల నుండి ఉన్న సమస్య రోడ్డును ఎన్నిసార్లు వారి దృష్టికి తీసుకుపోయిన పట్టించుకోలేదని, పరిస్థితుల్లో తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ దృష్టికి తీసుకెళ్లిన వెంటనే తక్షణమే ఈ రోడ్డు మంజూరు చేయించినందుకు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు కురాకుల యాదగిరి, గోలి రాంరెడ్డి, గుత్త వినోద, మాజీ ఎంపిటీసీ గుడెపు యాదగిరి, మహిళా మండలి నాయకురాలు దాసరి వీరలక్ష్మి, పసునూరి లక్ష్మి, మెతుకు ముత్తమ్మ, ఆసర్ల బీరుమల్లు, పెద్ద గూడెపు యాదగిరి, డప్పు మల్లేష్, తాళ్లపల్లి పున్నం, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మేకల పవన్, డప్పు వెంకన్న, భయ్య బిక్షం, నారబోయిన లింగస్వామి, కొక ఉమేష్, బాలెంల మహేందర్, బండ నరేందర్, పోలెపాక ఉపేందర్, బాలెంల జీవన్, ఊడుగు మల్లేష్, ఎన్ఎస్‌యుఐ నాయకులు పెరుమాండ్ల నిఖిల్, ప్రజలు కాలనీవాసులు పాల్గొన్నారు.



# అంబేద్కర్ నగర్ కాలనీవాసుల నిరసన

ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్: 17వ వార్డు అంబేద్కర్ నగర్ కాలనీలోని వ్యవసాయ మార్కెట్ ప్రధాన గేట్ ఎదురుగా ఉన్న వీధిలో నిర్మించతలపెట్టిన సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసి 14 నెలలు గడుస్తున్నా నేటికి నిర్మాణ పనులు చేపట్టలేదని, వెంటనే సిసిరోడ్డు నిర్మాణం చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టపల్లి సైదులు డిమాండ్ చేశారు. గురువారం అంబేద్కర్ నగర్‌లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023 అక్టోబర్ 9వ తేదీన అప్పటి జిల్లా మంత్రి జగదీష్‌రెడ్డి చేతుల మీదుగా సిసిరోడ్డుకు శంకుస్థాపన చేశారని, నేటికి 14నెలలు కావస్తున్నా నేటికి రోడ్డు నిర్మాణం పూర్తి కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సిసిరోడ్డు నిర్మాణం



పూర్తి చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిచో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షులు అర్వపల్లి లింగయ్య, జిల్లా సహాయ కార్యదర్శి శిరంశెట్టి రామారావు, నాయకులు పిండి నాగమణి, శిరంశెట్టి శ్రీనివాస్, యాకుబ్, పద్మ, రూప, మంగ, రాము, ఇమామ్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర మంత్రివర్గం నుండి అమిత్‌షాను బర్తరఫ్ చేయాలి



ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్: డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వ్యవస్థలోని ప్రధాన భాగమైన పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ బద్దంగా పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికై హోంశాఖమంత్రిగా రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన అమిత్‌షా అంబేద్కర్ పై అహంకారపూరితమైన వ్యాఖ్యలు చేయడం దుర్మార్గమని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని నల్లాలబావి సెంటర్‌లో కెవిపిఎస్ ఆధ్వర్యంలో అమిత్‌షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత అహంకారంతో అంబేద్కర్ ఏమైనా దేవుడా, ఆయనను పదే పదే స్మరించడం కన్నా దేవుడిని స్మరిస్తే స్వర్గానికి వెళతారని అంబేద్కర్‌ను అవమానపర్చే విధంగా వ్యాఖ్యానించడం దుర్మార్గమని అన్నారు. మనువాద కేంద్ర ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా రాజ్యాంగ రక్షణ కోసం అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా పోరాటాలు ఉదృతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కొలిశెట్టి యాదగిరిరావు, మట్టపల్లి సైదులు, పిండిగ నాగమణి, ఎం.రాంబాబు, అర్వపల్లి లింగయ్య, కృష్ణారెడ్డి, శ్రీలత, విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు సంతోషంగా ఉంటేనే దేశం సుభిక్షం

ప్రజాపక్షం/చండూరు: రైతులు సంతోషంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని గాంధీజీ విద్యా సంస్థల చైర్మన్ , ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు అన్నారు. చండూరు మున్సిపాలిటీలోని గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులకు వ్యవసాయంపై అవగాహన కల్పించడం కోసం గురువారం గుర్రంపోడ్ మండలంలోని శ్రీ చందా గోవిందరెడ్డి మరియు ధనమ్మ వ్యవసాయ క్షేత్రాన్ని సందర్శించారు. వ్యవసాయ క్షేత్రంలోని వరి, మినుములు, ఎర్రపప్పు, ఉల్లి ,ఉలవలు, బత్తాయి , పత్తి , చెరుకు వంటి పంటలను పరిశీలించి పంటల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యా సంస్థల చైర్మన్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ



గ్రామాలు దేశానికి పట్టు కొమ్మలని ,రైతే రాజు రైతు లేనిదే మనకు ఆహారం లేదని , రైతులు సంతోషంగా ఉంటేనే దేశం మొత్తం సుభిక్షంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యా సంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ సత్యనారాయణమూర్తి, పాలకూరి కిరణ్ కుమార్ విద్యార్థులు పాల్గొన్నారు.

## కొరివి కృష్ణస్వామి ఆశయ సాధనకు కృషి చేయాలి

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: కొరివి కృష్ణస్వామి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని బీసీ జేఏసీ నాయకులు దాసరాజు జయరాజు, చేగొండి మురళీయాదవ్, దళిత సంఘాల నాయకులు డాక్టర్ రాజులు అన్నారు. గురువారం కృష్ణస్వామి 57వ వర్థంతి సందర్భంగా పట్టణంలోని జ్యోతిబాపూలే భవనంలో కృష్ణస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. కృష్ణస్వామి పేదల సమస్యల పరిష్కారానికై పత్రికను స్థాపించి పాత్రికేయుడిగా పనిచేశారని, హైద్రాబాద్ నగర తొలి మేయర్‌గా పేదలకు సేవలు అందించారని అన్నారు. కార్యక్రమంలో జ్వాలా ఈశ్వరచారి, పున్నా రాములు, బ్రహ్మయ్య, చావలా వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.





## అమిత్‌షాను వెంటనే భర్తరఫ్ చేయాలి

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ పార్లమెంట్‌లో అవమానపరిచే విధంగా మాట్లాడిన కేంద్రమంత్రి అమిత్‌షాను వెంటనే భర్తరఫ్ చేయాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తలకొప్పుల సైదులు అన్నారు. గురువారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ మోడి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చేందుకు కుట్రలు చేస్తుందని, అందులో భాగంగానే అమిత్‌షా అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని అన్నారు. కార్యక్రమంలో జంగిలి లింగయాదవ్, చాంద్‌పాషా, సురేష్ పాల్గొన్నారు.

## 25లోగా అధికారులు ఇంటింటి సర్వే పూర్తి చేయాలి

ప్రజాపక్షం/మునగాల: అధికారులు ఈనెల 25వ తేదీలోగా ఇంటింటి సర్వేను పూర్తి చేయాలని, సర్వేలో ఎలాంటి పొరపాట్లు లేకుండా పారదర్శకతతో నిర్వహించాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, గృహనిర్మాణశాఖ జిల్లా అధికారి విజయసింగ్ అన్నారు. గురువారం మండలంలోని గణపవరం, తిమ్మారెడ్డిగూడెం, కొక్కిరేణి గ్రామాల్లో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల ఆన్‌లైన్ సర్వేను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లను వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, ఎవరైనా లబ్దిదారులు అందుబాటులో లేకుంటే గ్రామంలో దప్పు చాటింపు, ఫోన్, వాట్సప్ ద్వారా ఇందిరమ్మ కమిటి ల ద్వారా తెలియజేసి, ఫోటో దిగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వర్కు ఇన్స్‌పెక్టర్లు జెఎస్ఎన్ మూర్తి, అబ్దుల్లా, ఎంపీడీవో రమేష్ దీన్‌దయాల్, ఎంపీవో దార శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు వీరారెడ్డి, జావేద్, పవన్‌కుమార్ పాల్గొన్నారు.



## హామీల అమలు ఘనత కాంగ్రెస్‌దే

ప్రజాపక్షం/తిరుమలగిరి: ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలు అమలు చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికే దక్కిందని తిరుమలగిరి మండల కాంగ్రెస్ అధ్యక్షులు వై.నరేష్ అన్నారు. గురువారం మండల పరిధిలోని సిద్ది సముద్రం గ్రామ పంచాయతీ పరిధిలోని ఐకెపి సెంటర్లో రైతులకు బోనస్ జమ అయిన సందర్భంగా రైతులతో కలిసి సంబురాలు నిర్వహించి, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఎన్నికల ముందు ప్రకటించిన విధంగానే రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర, బోనస్, రుణమాఫీ, ఉచిత కరెంట్, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, 500 రూపాయలకే గ్యాస్ సరఫరాను అందించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు జుమ్మిలాల్‌నాయక్, సుంకరి జనార్ధన్, కందుకూరి అంబేద్కర్, రవినాయక్, వేణురావు, నాగన్న, భాస్కర్‌నాయక్, హీరునాయక్, కిష్టనాయక్, రాములునాయక్ తదితరులు పాల్గొన్నారు.



## అక్రమ అరెస్టులు అప్రజాస్వామికం

ప్రజాపక్షం/కోదాడ: ప్రజాస్వామ్యంలో శాంతి యుతంగా నిరసన తెలిపేందుకు వెళ్తున్న తమను అక్రమంగా అరెస్టు చేయడం అప్రజాస్వామికమని మాల మహానాడు జిల్లా అధ్యక్షురాలు పిట్టల భాగ్యమ్మ అన్నారు. గురువారం ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపుమేరకు హైద్రాబాద్ వెళ్తున్న తమను పోలీసులు అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అరెస్టులతో తమ ఉద్యమాన్ని ఆపలేరని, ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్దమని అన్నారు. ప్రభుత్వం వెంటనే వర్గీకరణను నిలిపివేయాలని, లేనిపక్షంలో మాల మహానాడు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మేకల కోటేశ్వరరావు, కందుల శ్రీకాంత్, పలపాటి సుమలత, నాగేంద్ర, విక్టోరియా పాల్గొన్నారు.



## ఆర్థిక సహాయం అందజేత

ప్రజాపక్షం/చండూరు: మండలంలోని జోగిగూడెంకు చెందిన బేరే లింగయ్య అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మరణించారు. ఇట్టి విషయం తెలుసుకున్న మాజీ ఎంపిపి తోకల వెంకన్న గురువారం జోగిగూడెంలో మృతుడు లింగయ్య మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి 10వేల రూపాయల ఆర్థిక సహాయంను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉడుత శేఖర్ పాల్గొన్నారు.






## మహాసభల గోడ పత్రిక ఆవిష్కరణ

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి:** డిసెంబర్ 23 నుండి 25 వరకు సిద్దిపేటలో జరగబోయే ఏబివిపి 43వ రాష్ట్ర మహాసభల గోడ పత్రికలను గురువారం మండల కేంద్రంలో ఏబివిపి నల్గొండ విభాగ్ హాస్టల్స్ కన్వీనర్ యలమల గోపిచంద్ ఏబివిపి నాయకులతో కలిసి ఆవిష్కరణ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏబివిపి ప్రపంచంలోనే అతిపెద్ద స్టూడెంట్ ఆర్గనైజేషన్ అని అన్నారు. అన్ని రంగాల విద్యార్థుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఏబివిపి అనునిత్యం పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏబివిపి నగర కార్యదర్శి చేపూరి కార్తీక్, ఏబివిపి నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలకు అద్దె భవనం కావలి

**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** నకిరేకల్ నియోజక వర్గ పరిధిలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలను నిర్వహించుటకు అద్దె భవనం కావలెనని సంభందిత కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేశారు. 5 వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు సుమారు 640 మంది విద్యార్థులకు సరిపడ వసతులతో కూడిన భావనం అద్దెకు ఇవ్వడానికి ఆసక్తి గల వారు నకిరేకల్ లోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ,కళాశాల ప్రిన్సిపాల్‌ను చిరునామాలో గాని, 7995010663 నెంబర్ కు సమాచారం అందించాల్సింగా వారు కోరారు.

## డిమాండ్లను పరిష్కరించాలని ధర్నా

**ప్రజాపక్షం/గుండాల:** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ వద్ద గురువారం గ్రామ పంచాయతీ కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని గ్రామ పంచాయతీ సిబ్బంది ధర్నా నిర్వహించారు. ఈసందర్భంగా మండల జేఏసి చైర్మన్ ఈటికల పరశురాములు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కార్మికుల వేతనాలను ప్రభుత్వం బడ్జెట్‌ను కేటాయించాలని, జీవో నెం. 51ని సవరించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ. 5లక్షలు, ఇన్సూరెన్స్, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, కార్మికులు వేతనాలు పెంచాలని, కార్మికులకు ఇందిరమ్మ ఇండ్లు, స్థలాలు ఇవ్వాలని, మరణించి కార్మికుల కుటుంబ సభ్యులకు ఉద్యోగం కల్పించాలని తదితర హామీలను అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిబాబు, యాదయ్య, ఇందిరా, వెంకటమ్మ, లక్ష్మి, లింగయ్య, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## యుటిఎఫ్ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ



**ప్రజాపక్షం /నార్కట్ పల్లి:** ఈ నెల 28 నుండి 30 వరకు నిర్వహించు తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫడరేషన్ ఆరవ రాష్ట్ర విద్య వైజ్ఞానిక మహాసభల గోడ పత్రికను యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నర్రా శేఖర్ రెడ్డి గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన టి ఎస్ యుటిఎఫ్ ఏర్పడి పది సంవత్సరాల సందర్భంగా దశాబ్ది ఉత్సవాలను కూడా జరుపుతున్నాట్లు తెలిపారు. విద్యావ్యవస్థని గాడిలో పెట్టి ప్రభుత్వ విద్యా విధానాన్ని పటిష్టపరిచి సామాన్యుల అండగా ఉండి,ఉపాధ్యాయుల సమస్యలు పై ఎల్లవేళలా పోరాటం చేసేటువంటి సంఘంగా ముందుండి నడిపిస్తున్నదన్నారు.సామాజిక స్రృహ లో భాగంగా అనేక సామాజిక కార్యక్రమాలు సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నమని,పాఠశాల విద్యలో పర్యవేక్షణ అధికారులను రెగ్యులర్ వారిని నియమించాలని మధ్యాహ్నం భోజన మేను యొక్క చార్జీలను పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. మిగిలిపోయిన ప్రమోషన్లను వేసవిలోవుగా పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి రాములు,యుటిఎఫ్ రాష్ట్ర సభ్యురాలు అరుణ, మండల అధ్యక్షులు రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఆదినారాయణ, ప్రతాపరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మైనార్టీలు కుట్టు మిషన్లకు దరఖాస్తు చేసుకోవాలి



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి :** తెలంగాణ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా నిరుద్యోగ పేద మైనారిటీ వర్గాలకు చెందిన మహిళల కొరకు ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా అందిస్తున్న ఉచిత కుట్టు మిషన్లు పొందడానికి దరఖాస్తు చేసుకోవాలని టిపిసిసి మైనార్టీ వైస్ చైర్మన్ జమాల్ షరీఫ్ తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ 18 నుండి 55 సంవత్సరాల వయస్సు కలిగి, ఆదార్ కార్డ్, ఓటర్ ఐడి కార్డుతో పాటు కనీస విద్యార్హత 5వ తరగతి కలిగి ఉండాలన్నారు. డిసెంబర్ 31లోపు ఆన్ లైన్ ప్రక్రియ అనంతరం హార్డ్ కాపీలను డౌన్లోడ్ చేసుకుని సంబంధిత ధృవీకరణ పత్రాలను జతపరచి ఆయా జిల్లాలలో గల మైనార్టీ సంక్షేమ శాఖ కార్యాలయాలలో సమర్పించాలన్నారు.

**ప్రజాపక్షం/నందికొండః** నల్లగొండ జిల్లా పట్టణ పేదరిక నిర్మూలనా సంస్థ ద్వారా టైలరింగ్ శిక్షణ పొంది అనుభవం ఉండి అర్హత కలిగిన మైనారిటీ మహిళలకు ఉచిత కుట్టుమిషన్లు పంపిణీ చేయనున్నట్లు నందికొండ మున్సిపల్ కమిషనర్ దండు శ్రీను తెలిపారు. తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళాశక్తి స్కీమ్ లో భాగంగా మైనారిటీ వెల్ఫేర్ శాఖ ఈ పథకం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తుందని అర్హులైనవారు వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హులైన మైనారిటీ మహిళలు తదుపరి స మాచారం కోసం సంబందిత మున్సిపాలిటీ కార్యాలయంలో మెప్మా విభాగంలో సంప్రదించాలన్నారు.

## మాదకద్రవ్యాలపై అవగాహన, ప్రతిజ్ఞ

**ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్:** నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ అదేశానుసారం గురువారం జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. అ నంతరం మాదకద్రవ్యాలపై విద్యార్థులతో ప్రతిజ్ఞ, పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి నర్సింహరావు, డిప్యూటి తహసిల్దార్, ఎంపీడీవో లు మాట్లాడుతూ యువత మత్తు పదార్ధాలకు దూరంగా ఉండాలని, మాదకద్రవ్య వ్యసనానికి లోనుకాకుండా విద్యార్థులను, యువకులను తల్లిదండ్రులు చూసుకోవాలని పిలుపునిచ్చారు. సిడిపిఒ, సూపర్‌వైజర్, ప్రిన్సిపాల్, అధికారులు, కా ర్యాలయ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.




## ప్రాణం పోయేవరకూ పట్టించుకోరా?

**ప్రజాపక్షం/భువనగిరి :** ప్రాణం పోతున్నా పట్టించుకోరా.. అని ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాసాల వినోద్ యాదవ్ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని నిరుపేద ప్రజలకు నాణ్యమైన ఉచిత విద్య, నాణ్యమైన ఉచిత వైద్యం, నిరుద్యోగులందరికి ఉపాధి, భుమిలెని నిరుపెదలకు ఒక ఎకరం భూమి, ఇల్లు లేనివారికి 200 గజాల ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ గత మూడు రోజులుగా ధర్మ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు నల్ల నరేందర్ మహారాజ్ ఆమరణ నిరాహార దీక్షకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా నడిబుడ్డున ఆమరణ నిరాహార దీక్ష చేస్తుంటే కనీసం అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. దీక్ష చేస్తున్న నరేందర్ ఆరోగ్యం చాలా క్షిణించి కనీసం మాట్లాడలేని స్థితిలో ఉన్నాడని తెలిపారు. ఈ దీక్షకు జై భీమ్ ఆటో యూనియన్, లంబాడి హక్కుల సాధన సమితి, మహజన గళం కళాకారులు, వివిధ కళాశాలల విద్యార్థులు పెద్ద ఎత్తున సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా నాయకులు లింగస్వామి, శాంతి కుమార్, శివ, శ్రీకాంత్, సాయి, మహేష్, రాకేష్, నరెందర్, స్వామి, వెంకటేష్, సాయి కిరణ్, శ్రీకాంత్, పర్శురామ్, గోవర్ధన్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.



అధికారుల నిర్లక్షాన్ని ఎండగడుతూ రాస్తారోకో...

ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆమరణ నిరాహార దీక్ష చేస్తూ మూడు రోజులు గడుస్తున్నా పట్టించుకోకుండా చోద్యం చూస్తున్నా అధికారుల నిర్లక్షాన్ని ఎండగడుతూ ధర్మ సమాజ్ పార్టీ కార్యకర్తలు రాస్తారోకో నిర్వహించారు. దాదాపు గంటకు పైన రోడ్డు పై ట్రాఫిక్ జామ్ అయ్యింది. పోలీసులు ధర్మ సమాజ్ పార్టీ నాయకులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు.



## సిపిఐ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/చివ్వెంల:** 30న నల్లగొండలో జరిగే ఉమ్మడి నల్లగొండ సిపిఐ బహిరంగ సభను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బూర వెంకటేశ్వర్లు, చివ్వెంల మండల కార్యదర్శి ఖమ్మంపాటి రాములు పిలుపునిచ్చారు. గురువారం చివ్వెంల మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో 100 వసంతాల ఉత్సవాల పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ నెల 26తో 100 సంవత్సరంలోకి అడుగిడుతుందని, అందుకే నల్లగొండ జిల్లా కేంద్రంలో జరిగే బహిరంగ సభకు సిపిఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రేగటి లింగయ్య, ఖమ్మంపాటి రామలింగం, పొది లింగయ్య, వెంకటమ్మ, హైతరాజు లింగయ్య, సత్యమ్మ, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి



**ప్రజాపక్షం/చింతలపాలెం:** విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎంపీడీవో భూపాల్‌రెడ్డి కోరారు. గురువారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, చెడు వ్యసనాలకు పోయి జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి, మాదకద్రవ్యాలపై పోస్టర్లు విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీవో, ఆర్ఐ వాసు, అంగన్‌వాడీ టీచర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి నాగులమీరా తదితరులు పాల్గొన్నారు.

## ఇసుకలారీ పట్టివేత




**ప్రజాపక్షం/అనంతగిరి:** ఆంధ్రప్రదేశ్ ఎన్టీఆర్ జిల్లా వత్సవాయి మండలం లింగాల వాగు నుండి అక్రమంగా దొంగతనంగా ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా టిప్పర్ నెంబర్ టిఎస్04యుబి0999 గల లారీలో ఇసుకను తరలిస్తుండగా గురువారం తెల్లవారుజామున 5గంటల సమయంలో శాంతినగర్ గ్రామ శివారులో ఎస్ఐ నవీన్‌కుమార్, సిబ్బందితో కలిసి పట్టుకున్నట్లు తెలిపారు. డ్రైవర్ వేముల వీరన్న, లారీ యాజమాని కంతేటి త్రినేల్‌కుమార్‌పై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

## ప్రభుత్వం హామీ ఇచ్చేవరకూ సమ్మె

**ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్ః** తమను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయము ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మె గురువారం పదవ రోజు ఉధృతంగా కొనసాగింది. ఈ సందర్భంగా అసంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మొలుగూరి కృష్ణ ,బొమ్మగాని రాజులు మాట్లాడుతూ విద్యాశాఖలోని సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగులుగా రాష్ట్రవ్యాప్తంగా 19300 మంది నల్గొండ జిల్లాలో దాదాపుగా 1100 మంది వివిధ విభాగాలుగా పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర ప్రతినిధులుగా రాష్ట్ర అసోసియే ప్రెసిడెంట్ క్రాంతికుమార్ , రాష్ట్ర కార్యదర్శి కంచర్ల మహేందర్ , గౌరవ సలహాదారులు ఎమ్. నీలాంబరి, సింగం జానకి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు మెరుగైన వైద్య సేవలందించాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశం



**ప్రజాపక్షం/పెద్ద అడిశర్లపల్లి:** ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల ద్వారా గ్రామీణ ప్రాంతాల నుంచి వివిధ రకాల వ్యాధులతో వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి వైద్యాధికారులను ఆదేశించారు. గురువారం ఆమె పిఏ పల్లి మండల ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఆరోగ్య కేంద్రానికి వస్తున్న అవుట్ పేషెంట్ల వివరాలు, వివిధ రకాల జబ్బులతో వస్తున్న వారి వివరాలు, ప్రసవాలు, ఇతర పేషంట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వైద్య ఆరోగ్య కేంద్రంలోని రిజిస్టర్లను, స్టాక్ రిజిస్టర్లు, మందులు అన్నిటిని పరిశీలించారు. గర్భిణీ లకు నిర్వహించే పరీక్షలలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా నెలనెలా రెగ్యులర్ గా పరీక్షలు నిర్వహించాలని చెప్పారు. అదేవిధంగా చిన్న పిల్లలకు ఇచ్చే టీకాలు, చెప్పారు. కాగా పిఏ పల్లి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో స్టాఫ్ నర్స్ లేరని తెలుసుకుని తక్షణమే డిప్యూటేషన్ పై స్టాఫ్ నర్సును ఏర్పాటు చేయాలని, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని ఆదేశించారు. అంతేకాక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలోనే స్టాఫ్ నర్స్ నివాసం ఉండేలా నివాస గృహాన్ని నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపించాలని ఆమె చెప్పారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఇదే మండలం పోతిరెడ్డిపల్లి లో నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. సర్వే సందర్భంగా ఎదురవుతున్న సమస్యలు, ఇతర వివరాలను ఆమె సర్వే బృందాలను అడిగి తెలుసుకున్నారు. సర్వేలో ఏవైనా సమస్యలు వచ్చినట్లయితే తక్షణమే తమ దృష్టికి తీసుకురావాలని, అలాగే జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1800 4251442 కు ఫోన్ చేయాలని చెప్పారు.గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, దేవరకొండ ఆర్‌డిఓ రమణారెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్ రావు ,ఎం పి డి ఓ తదితరులు ఉన్నారు.

# అమిత్ షా హోం మంత్రి పదవికి రాజీనామా చేయాలి

**ప్రజాపక్షం/వలిగొండ :** పార్లమెంటు సాక్షిగా హోంమంత్రి అమిత్ షా అంబేద్కర్‌ను అవమానపరిచినందుకు నిరసనగా మాల మహానాడు వలిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో గురువారం రాస్తారోకో నిర్వహించి, అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల ఉపాధ్యక్షులు పుర్మ అంజయ్య, ప్రధాన కార్యదర్శి కాశమల్ల శేఖర్, కోశాధికారి చలిచీమల కృష్ణ, సహాయ కార్యదర్శి కట్ట సురేష్, సీనియర్ నాయకులు సల్వాద్రి రవీందర్, నీలం నరేందర్, సల్వాద్రి నరసింహ, చిరంజీవి, ప్రణయ్, నరేష్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/వలిగొండ :** అహంకారపూరితమైన మరియు తిరస్కార స్వరంతో అమిత్ షా భారతదేశ లౌకిక మరియు ప్రగతిశీల రాజ్యాంగ రూపశిల్పి పైన చూపిన అగౌరవాన్ని, అపహాస్యం చేయడానికి ప్రయత్నించారని, ఈ అవమానకరమైన వ్యాఖ్యలకు బాధ్యత వహిస్తూ హోం మంత్రి అమితాషా రాజీనామా చేయాలని మరియు క్షమాపణ చెప్పాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి డిమాండ్ చేశారు.








**ప్రజాపక్షం /నార్కట్ పల్లి:** రాజ్యసభలో కేంద్రమంత్రి అమిత్ షా భారత రాజ్యాంగ నిర్మాత భారత రత్న అంబేద్కర్ పై చేసిన వ్యాఖ్యలపై వెంటనే క్షమాపణలు చెప్పాలని ఆయన తన పదవికి ఎం జి యూ విద్యార్థి నేత వాడపల్లి నవీన్ డిమాండ్ చేశారు. మనస్మృతిని నమ్మి మీకు రాజ్యాంగం గురిం చి మాట్లాడండి నైతిక అర్హత లేదని రాజ్యాంగం ద్వారా వచ్చిన పదవులకు అమిత్ షా అనర్హులని అంబేద్కర్ రాజ్యాంగం జోలికి వస్తే దళిత బహుజనులంతా మి మ్మల్ని ఈ దేశం నుంచి బహిష్కరిస్తారని హెచ్చరించారు.

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** భారత రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్‌ను అవమానించే విధంగా పార్లమెంట్‌లో మాట్లాడిన కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంట్ సభ్యత్వాన్ని వెంటనే రద్దు చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు ఏకుల సురేష్ గురువారం ఒక ప్రకటనలో కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

**ప్రజాపక్షం/ హాలియాః** భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా బహిరంగంగా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శీను డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ను కేంద్ర మంత్రి అమిత్ షా అవమానించడాన్ని నిరసిస్తూ గురువారం హాలియాలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో ఆయన దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో దుబ్బ రామచంద్రయ్య, రమేష్, కారంపూడి ధనమ్మ, నాగార్జున, మల్లయ్య, బషీర్, జగదీష్, వెంకన్న, రవి నాయక్, సతీష్, అరవింద్, శివ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/దేవరకొండ:** భారత పార్లమెంట్ సాక్షిగా భారత రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ ను కించపరిచే విధంగా మాట్లాడిన కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేసి, కఠినంగా శిక్షించాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ జిల్లా కన్వీనర్ అంకూరి శివ గురువారం డిమాండ్ చేశారు.

**ప్రజాపక్షం/తిరుమలగిరి:** భారతరాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్‌ను అవమానపర్చిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా వెంటనే బహిరంగ క్షమపణ చెప్పాలని సామాజిక కులాల ఐక్యవేదిక నాయకులు కందుకూరి ప్రవీణ్ డిమాండ్ చేశారు. గురువారం తిరుమలగిరిలోని అంబేద్కర్ చౌరస్తాలో అమిత్‌షా దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో బుషిపాక ఉదయ్‌కుమార్, సంఘపాక రవి, కందుకూరి వెంకన్న, అన్వర్‌పాషా, దర్శనం శేఖర్, సిరుపంగి నరేష్, పోతురాజు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఎబివిపి 43వ రాష్ట్ర మహాసభల గోడ పత్రిక ఆవిష్కరణ

**ప్రజాపక్షం/దేవరకొండ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో గురువారం ఈనెల 23 నుండి 25 వరకు సిద్దిపేటలో జరగబోయే ఏబివిపి రాష్ట్ర మహాసభల గోడ పత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏబివిపి దేవరకొండ నగర కార్యదర్శి అంకూరి శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రపంచంలోని అతిపెద్ద సభ్యత్వం కలిగిన విద్యార్థి సంఘం ఏబివిపి అని అన్నారు. ఈకార్యక్రమంలో కార్తీక్, సాయి, కావ్య, ఊర్మిళ, రుక్మిణి, గాయత్రి పాల్గొన్నారు.






## అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్ల కల సాకారం

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్ల కల సాకారం కానున్నదని చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్ రెడ్డి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో భాగంగా లబ్ధిదారుల ఎంపిక పరిశీలన కార్యక్రమంలో ఆయన గురువారం పద్మా నగర్ కాలనీలో ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లిస్టులో ఉన్న దరఖాస్తుదారుల ఇంటి స్థలాలను అర్హతలను ఆయన పరిశీలించారు. దరఖాస్తు చేసుకున్న వాళ్ల యొక్క అర్హత, అనర్హత వివరాలను అడిగి తెలుసుకుని ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌లో పొందుపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖాళీ స్థలం కానీ రేకుల ఇళ్ల నిర్మాణం ఉన్నప్పటికీ పక్కా ఇంటి నిర్మాణం కోసం నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసి పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు నిర్మాణానికి అయ్యే ఖర్చును చెల్లిస్తుందని తెలిపారు. మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ గుత్తా వెంకట్ రెడ్డి అదనపు ఆర్ఐ నరసింహారెడ్డి, ఇందిరమ్మ ఇళ్ల సర్వే సిబ్బంది మున్సిపాలిటీ కంప్యూటర్ ఆపరేటర్ చిరంజీవి ఆయన వెంట ఉన్నారు.

## బెల్టు షాపులో మద్యం స్వాధీనం




**ప్రజాపక్షం/మర్రిగూడ:** నమ్మదగిన సమాచారం మేరకు మర్రిగూడ నుండి ఎస్ఐ సిబ్బంది తో కలిసి గురువారం లెంకలపల్లి గ్రామానికి చెందిన బెల్ట్ షాప్ పై రైడ్ నిర్వహించి చేపల స్వామికి సంబంధించిన ఇంటిలో సుమారుగా 7.8 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగింది, ఇప్పటికే మునుగోడు నియోజకవర్గంలో బెల్ట్ షాపుల బంద్‌కు ప్రత్యేక దృష్టి సారించారు. ఈ నేపథ్యంలో అన్ని గ్రామాలలో బెల్ట్ షాపుల ముసివేత కోసం ముమ్మ రంగా తనిఖీలు చేస్తున్నారు అందులో భాగంగానే మం డల పరిధిలోని లెంకలపల్లి గ్రామంలో పోలీసులు నిర్వ హించిన తనిఖీల్లో మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు.

## కరాటే విద్యార్థులకు కలర్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్

**ప్రజా పక్షం/ నల్లగొండ టౌన్:** పట్టణంలోని భాగ్యనగర్ కాలనీలో షావోలిన్ షోటోఖాన్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో గురువారం ఇండియాకు చెందిన కరాటే విద్యార్థులకు కలర్ బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షావోలిన్ షోటోఖాన్ స్పోర్ట్స్ కరాటే ఇండియా ఫౌండర్ డైరెక్టర్ బ్లాక్ బెల్ట్ 7వ డాన్ ఇండియా చీఫ్ ఇన్స్ట్రక్టర్ ఇండియా సీనియర్ ఎగ్జామినర్ నాంపల్లి కనకారావు కలర్ బెల్ట్ సర్టిఫికెట్ ల ను అందజేయడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ చిన్నప్పటి నుండే చదువుతోపాటు మార్షల్ ఆర్ట్స్ విద్యలను అభ్యసించడం వలన మనో ధైర్యం కలిగి ఉంటారని అన్నారు అంతే కాకుండా మునుముందు మరిన్ని బెల్టులు సాధించాలని కోరారు. కలర్ బెల్ట్ సాధించిన విద్యార్థులను అభినందించారు.

